**ఆర్థిక, పౌరఫరాల శాఖ మంత్రి కార్యాలయం,**

**తెలంగాణ సచివాలయం, హైదరాబాద్.**

పత్రిక ప్రకటన                                        తేదీ : 22.08.2018

- కేరళకు బయలుదేరిన 500 మెట్రిక్ టన్నుల బియ్యం.
- జెండా ఊపి ట్రక్కులను పంపిన మంత్రి ఈటల.
- తెలంగాణ ప్రభుత్వం మానవత్వం ఉన్న ప్రభుత్వం.
- ఆపదలో సాయాన్ని డబ్బుల రూపంలో లెక్కకట్టం.

దైవభూమిగా పేరొందిన కేరళను ప్రకృతి అతలాకుతలం చేసింది. ఆపదలో ఉన్న కేరళ ప్రజలని ఆదుకొనేందుకు సీఎం కెసిఆర్ గారు అందరికంటే ముందున్నారు అని అన్నారు ఆర్థిక పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్. తెలంగాణ ప్రభుత్వం మానవత్వమున్న ప్రభుత్వం అని , సీఎం కేసీఆర్ గారు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు అని, కేరళ బాధితులను ఆదుకోవడానికి ఆయన గొప్పగా స్పందించారు అని అయన అన్నారు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో డబ్బును లెక్కచేయకుండా మానవత్వాన్ని చాటుకోవాల్సిన అవసరం ఉంది. దీనిలో తెలంగాణ ప్రభుత్వం అందరికంటే ముందుంది అని అయన అన్నారు. కేరళ వరద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రజలు ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా, మానసికధైర్యం అందిచామన్నారు.

ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు 500 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేరళకు పంపిస్తున్నం. 25 ట్రక్కుల ను పచ్చజెండా ఊపి ప్రారంభించాము. ముఖ్యమంత్రి గారు ఆదేశించిన 24 గంటల్లోనే కేరళలో ఆకలితో అలమటిస్తున్న ప్రజలకు బియ్యం అందించేందుకు సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్ రెడ్డి, కమిషనర్ అకున్ సబర్వాల్, వారి సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనిచేసి బియ్యం సేకరించి లారీల్లో పంపిస్తున్నారు.. వారందరికీ మంత్రి అభినందనలు తెలిపారు.

500 మెట్రిక్ టన్నుల బియ్యం కేరళ రాష్ట్రం ఎడతాల పట్టణంలో సీడబ్ల్యూసీ గోదాముకు రేపు సాయంత్రం వరకు చెరుకుంటాయి. ప్రతి లారీకి జీపీఎస్ సిస్టం ఏర్పాటు చేసి మానిటరింగ్ చేస్తున్నాం.. దీనికోసం సివిల్ సప్లై ఆఫీస్ లో కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేసి ఒక ప్రత్యేక అధికారిని నియమించాం. కేరళ రాష్ట్ర ప్రభుత్వం కూడా తెలంగాణ నుంచి అందుతున్న సాయాన్ని మానిటర్ చేయడానికి ఒక తెలుగు అధికారిని ప్రత్యేకంగా నియమించినట్లు సమాచారం అందించింది. బియ్యం పంపిస్తున్న విషయాన్ని కేరళ మంత్రికి ఫోన్ లో తెలపడమే కాకుండా లేఖ కూడా పంపామని మంత్రి ఈటల రాజేందర్ తెలియజేశారు.

**PRO to Hon'ble Minister(Fin&CS),TS**